# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083



శనివారం 01-11-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :56 | WWW.MEKARTHI DINAPATRIKA.COM


## మోదీ చాలా కఠినమైన వ్యక్తి: ట్రంప్

'మోదీ గారు చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారు, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి' అని అభిప్రాయపడ్డారు.




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించి మాట్లాడుతూ, 'మోదీ గారు చూడటానికి ఎంతో మంచి వ్యక్తిలా కనిపిస్తారు, కానీ ఆయన చాలా కఠినమైన వ్యక్తి' అని అభిప్రాయపడ్డారు.ఆయన తన ఆసియా పర్యటనలో మిగతా 2లో

## అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తాం

కీలకమైన రేర్ ఎర్త్ ఎగుమతులపై వివాదానికి తెర

ఫెంటానిల్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని జిన్‌పింగ్ హామీ



కొంతకాలంగా వాణిజ్య యుద్ధంతో అట్టుడుకుతున్న ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య గురువారం జరిగిన మిగతా 2లో

## గోదావరి జలాల ఎత్తిపోతలపై మౌనమెందుకు

రాష్ట్రంలోని మల్లన్న సాగర్ కు గోదావరి జలాల ఎత్తిపోతలపై రగడ కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలోనే జాగృతి జనం బాట యాత్రలో ఉన్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేవారు.

మల్లన్న సాగర్‌కు గోదావరి జలాల ఎత్తిపోతలపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదన్నారు.



రాష్ట్రంలోని మల్లన్న సాగర్ కు గోదావరి జలాల ఎత్తిపోతలపై రగడ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే జాగృతి జనం బాట యాత్రలో ఉన్న తెలంగాణ జగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేవారు.మల్లన్న సాగర్‌కు గోదావరి జలాల ఎత్తిపోతలపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదన్నారు. సముద్రంలోకి మిగతా 2లో

మొంథా తుపాను నేపథ్యంలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

రైలు ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

హైదరాబాద్, ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో అధిక ప్రభావం

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో భారీగా పంట, ఆస్తి నష్టం వాటిల్లింది.

ఈ నేపథ్యంలోనే తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ వేముల శ్రీనివాసులు, డీజీపీ శివధర్ రెడ్డి, ఎండీ అశోక్ రెడ్డి, తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగిన సూచనలు చేయాలన్నారు.

ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు.

ప్రతీ కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి వారికి బాధ్యతలు అప్పగించాలన్నారు.

## ప్రతీ ఒక్క అధికారి ఫీల్డ్‌లోనే ఉండాలి.

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

జనజీవనానికి ఆటంకం లేకుండా చూడండి

పత్తి, ధాన్యం విక్రయ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలన్నారు. చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లో లెవల్ కల్వర్టుల దగ్గర పరిస్థితులను గుర్తించి స్థానికులను ముందే అలర్ట్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీగా పంట, ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలోనే తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మిగతా 2లో

## మూడు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందంటున్నారు



❄ముస్లిం ఓట్ల కోసమే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలనుకుంటున్నారన్న అరుణ

❄కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలను తిప్పికొట్టాలని వ్యాఖ్య

❄ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ

కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లో ఓటమి భయం మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోవడం కల



⌘జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం కల్ల అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

⌘తాను ఓడిపోతే ప్రభుత్వం పడిపోతుందని కేటీఆర్ గోతికాడ నక్కలా ఎదురుచూస్తున్నాడని కామెంట్ చేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం కల్ల అని మిగతా 2లో

## ఓట్లు వేస్తామంటే మోదీ డ్యాన్స్ కూడా చేస్తారు

ప్రధాని మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ

ఓట్ల కోసం మోదీ ఏమైనా చేస్తారని విమర్శ

ఛర్ పూజ సమయంలో మోదీ స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారని ఆరోపణ

దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని హామీ

బీహార్‌లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కూల్చాలని పిలుపు




## నన్ను విమర్శించడం వారి జన్మహక్కుగా భావిస్తున్నారు.

ఎన్డీఏ కూటమిదే ఘన విజయం

ఓట్ల కోసం మోదీ ఏ డ్రామా అయినా ఆడతారన్న రాహుల్ గాంధీ

మహారాష్ట్ర, హర్యానా లాగే బీహార్‌లో ఓట్లు దొంగిలిస్తారని ఆరోపణ

నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనున్న పోలింగ్




## 'మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది'



▸▸గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు మైనార్టీకి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 13 వేల దొంగ ఓట్లు నమోదు చేయించింది

▸▸ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తోపాటు ఏఐసీసీ నేతలకు చెప్పానని మహేష్ కమార్ గౌడ్ స్పష్టం చేశారు.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు మైనార్టీకి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు మిగతా 2లో

జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఏమైనా జరగొచ్చు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు.

ఈ నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని, కేటీఆర్ గుర్తు చేశారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 13 వేల దొంగ ఓట్లు నమోదు చేయించింది

దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారు: కేటీఆర్

మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్


రాష్ట్రంలో ఎటువంటి మార్పులైనా సంభవించవచ్చు



'కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించడంతో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదు. ఇందిరమ్మ రాజ్యం అంటూ.. పేదల కోసం ఒక్క ఇల్లు కట్టకున్నా హైడ్రా పేరిట బుల్డోజర్లతో పేదల ఇళ్లు కూల్చారు. యూసుఫ్‌గూడలో సన్మానం పేరిట ముఖ్యమంత్రే వెళ్లి సినీ కార్మికులతో శాలువాలు కప్పించుకున్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో మిగతా 2లో

## డబ్బులేమైనా చెట్లకు కాస్తున్నాయా?



❖మహాఘట్‌బంధన్‌పై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర విమర్శలు

❖ప్రతి కుటుంబానికి ఉద్యోగం హామీపై విమర్శలు

❖మోదీ, నితీశ్, లాలు సీమాంచల్‌ను నిర్లక్ష్యం చేశారని ఆరోపణ

❖సీమాంచల్ అభివృద్ధికి ఎంఐఎం మాత్రమే ప్రత్యామ్నాయం అని వెల్లడి

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీహార్ రాజకీయాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

# మోదీ చాలా కఠినమైన వ్యక్తి: ట్రంప్

భాగంగా దక్షిణ కొరియా లో మీడియాతో మాట్లాడుతూ, భారత్-పాకిస్థాన్ సంబంధాలు, వాణిజ్య ఒప్పందం, మోదీ వ్యక్తిత్వం గురించి వ్యాఖ్యానించారు. భారత్‌తో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు చేస్తామని ప్రకటించారు. ఇదే సందర్భంలో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, అందుకు మోదీ కఠిన వైఖరే కారణమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'భారత్, పాకిస్థాన్‌ల విషయానికొస్తే నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. నాకు ప్రధాని మోదీ పై గొప్ప గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి' అని ట్రంప్ పేర్కొన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు తాను మోదీకి ఫోన్ చేసి, 'మీరు పాకిస్థాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే మేం మీతో వాణిజ్య ఒప్పందం చేసుకోలేం'అని చెప్పినట్లు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. 'మోదీ చూడటానికి మంచి వ్యక్తి అయినా, ఆయన చాలా కఠినమైనవారు. యుద్ధం చేసి తీరుతామన్నారు. అయితే నా మాటలు విన్న రెండు రోజులకే మోదీ, షెరీఫ్ నాతో మాట్లాడి యుద్ధాన్ని ఆపేశారు' అని ట్రంప్ వివరించారు. కొంతకాలంగా ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. భారత్ రష్యా నుంచి చమురు కొనడం, అమెరికా భారత ఉత్పత్తులపై అధిక టారిఫ్‌లు విధించడం వంటి అంశాలు చర్చలకు అడ్డంకిగా మారాయి. అయితే ఇటీవల ట్రంప్, మోదీ ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ఈ వివాదాలు పరిష్కారమైనట్లు తెలుస్తోంది. అమెరికా టారిఫ్‌లను 16 శాతానికి తగ్గించడానికీ, బదులుగా భారత్ రష్యా చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికీ అంగీకరించినట్లు సమాచారం.

## అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తాం

సమావేశం ఫలప్రదమైంది. ఈ భేటీ అమెరికా-చైనా సంబంధాలలో ఒక 'అద్భుతమైన కొత్త ఆరంభం' అని ట్రంప్ అభివర్ణించారు. చర్చల అనంతరం చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. దీంతో పాటు పలు కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. దక్షిణ కొరియాలోని బుసాన్ నగరంలో ఇరు నేతలు దాదాపు రెండు గంటల పాటు రహస్యంగా చర్చలు జరిపారు. అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ "ఇది ఒక అద్భుతమైన సమావేశం. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. ముఖ్యమైన అంశాలపై కుదిరిన ఒప్పందాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తాం" అని తెలిపారు. చైనా ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న 57 శాతం సుంకాన్ని 47 శాతానికి తగ్గిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇది తమ సద్భావనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అత్యంత కీలకమైన పురోగతి రేర్ ఎర్త్ విషయంలో లభించింది. హైటెక్ తయారీ, రక్షణ పరికరాలకు అవసరమైన ఈ కీలక ఖనిజాల ఎగుమతులపై ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఏడాది పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా రేర్ ఎర్త్‌ను అమెరికాకు ఎగుమతి చేసేందుకు చైనా అంగీకరించిందని, ఈ ఒప్పందం భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ఓ అమెరికా అధికారి తెలిపారు.

## మూడు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందంటున్నారు

పట్టుకోవడం వల్లే కాంగ్రెస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆమె విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉండగా, వారిలో లక్షకు పైగా ముస్లిం మైనారిటీ ఓటర్లు ఉన్నారని డీకే అరుణ తెలిపారు. ఈ ఓట్లను తమ వైపు తిప్పుకోవాలనే దురుద్దేశంతోనే కాంగ్రెస్ ఇప్పుడు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని చూస్తోందని ఆరోపించారు. మైనారిటీలు ఈ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన గాడితప్పిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీకే అరుణ దుయ్యబట్టారు. "ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు నాతో ప్రచారానికి రావాలి. వారి వైఫల్యాలను నేను నిరూపిస్తా" అని సవాల్ విసిరారు. రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు అందరూ దోచుకోవడం, పంచుకోవడంలోనే మునిగిపోయారని ఘాటు విమర్శలు చేశారు. మంత్రుల మధ్య పంపకాల పంచాయితీలు నడుస్తున్నాయని, ఈ విషయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. "ఇంకో మూడు నెలల్లో ఈ ప్రభుత్వం కూలిపోతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. దేవుళ్లపై ఒట్లు వేసి హామీలిచ్చి, ఇప్పుడు చేతులెత్తేశారు" అని ఎద్దేవా చేశారు. ఇటీవల కొందరు జర్నలిస్టులు కొడంగల్ - వికారాబాద్ రైల్వే లైన్‌ను రాష్ట్ర ప్రభుత్వమే తెస్తున్నట్లు వార్తలు రాయడంపై ఆమె స్పందించారు. అది కృష్ణా - వికారాబాద్ రైల్వే లైన్ అని, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అని స్పష్టం చేశారు. కేవలం భూసేకరణ చేసినంత మాత్రాన రాష్ట్ర ప్రభుత్వమే ఆ లైన్ తెచ్చినట్లు అవుతుందా? అని ఆమె ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయం కాంగ్రెస్‌కు పట్టుకుందని బీజేపీ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. దాంతో ఎలాగైనా గెలవాలని కుయుక్తులు చేస్తోందని మండిపడ్డారు. మైనార్టీ ఓట్ల కోసం అజారుద్దీన్‌ను మంత్రి చేయబోతున్నారని, బీఆర్ఎస్ కూడా బీజేపీని నిలువరించాలనే యత్నంచేస్తోందన్నారు డీకే అరుణ.'ఎన్నికల్లో ఓడిపోతున్నరనే భయం కాంగ్రెస్‌కు పట్టుకుంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ఇలాంటి పనులు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ జూబ్లీహిల్స్ లో ఓడిపోతుంది. ఉపాధి కోసం వలస వచ్చిన వారే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కూడా ఒక్క పని చేయలేదు. కాంగ్రెస్ ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతుంది. రెండేళ్లుగా మైనార్టీకి మంత్రి పదవి గుర్తు రాలేదు ఓడిపోతామని తెలిసి మంత్రి పదవి నాటకం. ఓట్ల కోసం ఏ గడ్డి తినడానికి కాంగ్రెస్ రెడీ. మోదీ కేంద్ర ప్రభుత్వ నిధులు లేకుంటే రాష్ట్రంలో అభివృద్ధే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలే ఉంటదని ఆ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలే అంటున్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోవడం కల

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను ఓడిపోతే ప్రభుత్వం పడిపోతుందని కేటీఆర్ గోతికాడ నక్కలా ఎదురుచూస్తున్నాడని కామెంట్ చేశారు. ఆయన మాట్లాడుతున్న మాటలతో కుట్ర, కుతంత్రం అంతా బయటపడిందని తెలిపారు. పదవి కోసం ఎంత నీచానికైనా దిగజారుతామని ఆయనే బహిరంగంగానే చెప్పుతున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం కుర్చీలో రేవంత్‌రెడ్డి కూర్చోవడం జీర్ణించుకోలేక కేటీఆర్ తెగ గింజుకుంటున్నాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే తమ ప్రభుత్వం కూలిపోతుందని నీచపు మాటలు మాట్లాడిన వ్యక్తి కేటీఆర్ అని ఫైర్ అయ్యారు. వాళ్ల అయ్య కుట్రలు, ఆయన కుతంత్రాలు తెలిసే 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఇన్నాళ్లు ఎమ్మెల్యేలు కొట్టిన దెబ్బకు కేటీఆర్ మైండ్ బ్లాంక్ అయి నోరు మూసుకున్నాడని, ఇప్పుడు మళ్లీ జూబ్లీహిల్స్ బై పోల్ వేళ మళ్లీ అవే మాటలు మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం కల్లా అని కామెంట్ చేశారు. తమ గెలుపు తర్వాత కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఉంటుందో.. లేక బంగాళాఖాతంలో కలుస్తుందో చూసుకోవాలని హితవు పలికారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోలేదా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత అసలు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలోనే ఉండదన్నారు.

## డబ్బులేమైనా చెట్లకు కాస్తున్నాయా?

మహాఘట్‌బంధన్ నేత తేజస్వి యాదవ్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్జేడీ చీఫ్ లాలు ప్రసాద్ యాదవ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామన్న తేజస్వి హామీని ఆయన తీవ్రంగా ఎద్దేవా చేశారు. ఈ హామీని అమలు చేయాలంటే రాష్ట్రంలో దాదాపు 2.5 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుందని, దీనికి సుమారు 8 లక్షల కోట్ల రూపాయల వ్యయం అవుతుందని ఒవైసీ లెక్కలు చెప్పారు. "బీహార్ వార్షిక బడ్జెట్టే కేవలం 2 లక్షల కోట్లు. మరి 8 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు? డబ్బులు చెట్లకు కాస్తాయా?" అని ఒవైసీ ప్రశ్నించారు. ఇది కేవలం నెరవేర్చలేని హామీ అని, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని కొట్టిపారేశారు. ఇతర నేతలు కూడా సీమాంచల్ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఒవైసీ ఆరోపించారు. "ప్రధాని మోదీ మనసు గుజరాత్‌పై ఉంటే, లాలు యాదవ్‌కు తన కుమారుడిపై తప్ప మరో ధ్యాస లేదు. ఇక ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దృష్టి అంతా రాజ్‌గిర్‌పైనే" అని ఆయన విమర్శించారు.

## 'మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది'

టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌తోపాటు ఏఐసీసీ నేతలకు చెప్పానని మహేష్ కమార్ గౌడ్ స్పష్టం చేశారు. తమది సెక్యులర్ పార్టీ అని, మైనార్టీని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని ఆలోచన ఎప్పట్నుంచో ఉందన్నారు. అజారుద్దీన్ తనను కలిసి వెళ్లారన్నారు. సీఎం రేవంత్‌ను కూడా అజార్ కలుస్తారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుంది. ప్రస్తుతం మూడు మంత్రి పదవులు ఖాళీ ఉండగా.. ఎల్లుండి(అక్టోబర్ 31, శుక్రవారం) కేబినెట్‌లోకి అజారుద్దీన్ చేరనున్నారు. రాజభవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆ తర్వాత మరో రెండు మంత్రి పదవులను భర్తీ చేసే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితం రేవంత్‌రెడ్డి. ?ముగ్గురిని మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ ఇస్తామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల ప్రభుత్వం.. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రతిపాదన పంపింది.

## సీఎం రేవంత్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయబోయే రోడ్ షో, కార్నర్ మీటింగ్స్ ఏర్పాట్లపై మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, వాకిటి శ్రీహరి సమీక్ష చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభ/రోడ్‌షోను విజయవంతం చేయడానికి స్థానిక నేతలతో కలిసి ఏర్పాట్లపై కసరత్తు చేశారు. సీఎం పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా పర్యటన మార్గాన్ని భద్రతా సిబ్బందితో పూర్తి సమన్వయం చేసుకోవాని సూచించారు. సభా స్థలం వద్ద మరియు రోడ్‌షో మార్గంలో పటిష్టమైన బందోబస్తుకు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు, వెంగళ్రావు నగర్ డివిజన్ (వారి ఇన్‌ఛార్జ్ ప్రాంతం) నుండి పెద్ద ఎత్తున ప్రజలను, పార్టీ శ్రేణులను సభకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాస్వామ్య పండుగలా జరిగే ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి తుమ్మల కోరారు.

# ప్రతీ ఒక్క అధికారి ఫీల్డ్‌లోనే ఉండాలి.

సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ వేముల శ్రీనివాసులు, డీజీపీ శివధర్ రెడ్డి, ఎండీ అశోక్ రెడ్డి, తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు తగిన సూచనలు చేయాలన్నారు. ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి వారికి బాధ్యతలు అప్పగించాలన్నారు. అవసరమైన చోట ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాళ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి 24 గంటల పరిస్థితిపై ప్రతి రోజూ కలెక్టర్‌కు రిపోర్ట్ అందజేయాలన్నారు. రిపోర్ట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఒక్క అధికారి ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని, జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలన్నారు. చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లో లెవల్ కల్వర్టుల దగ్గర పరిస్థితులను గుర్తించి స్థానికులను ముందే అలర్ట్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన కాసేపట్లో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రులతో కలిసి ఏరియల్ సర్వేకు బయలుదేరనున్నారు. మొంథా తుపాను ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు. వరి కోతల సమయం,.. పలుచోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొంథా ప్రభావం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో అధికంగా ఉండటం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం నిర్దేశించారు.

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మొంథా ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని చెప్పారు.

నీటిమట్టాలను పరిశీలించండి

నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పురపాలక, గ్రామాల పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రెండేళ్లుగా మైనార్టీకి మంత్రి పదవి గుర్తు రాలేదగడ్డి తినడ%"కి కాంగ్రె%స్ రెడీ. మోదీ కేంద్రగస్ ప్రభుత్వం మూడు నెలే -ంటదc ఆ పార్టీ మంత్రు ఎమ్మెల్యేలే అంటున్నారు. కాంగ్రెస్ మంత్రు, ఎమ్మెల్యేలే ప్రభుత్వంపై అసంతృప్తితో -న్నారు బీజేపీ తప్పక%"ం%డా జూబ్లీహిల్స్‌లో గెస్తుంది' అ%" %స్పష్టం చేశారు. మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వరికోతల సమయమైనందున.. మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వరికోతల సమయమైనందున.. పలుచోట్ల రైతులు ధాన్యం ఆరబోశారని, వారికి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రంలో తుఫాన్ తీవ్రతపై బుధవారం సీఎం ఆరా తీశారు. హైదరాబాద్ సహా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో తుఫాన్ తీవ్రత అధికంగా ఉందని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ బృందాలు సమన్వయం చేసుకోవాలని, కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని అన్నారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో నివాసముండే కుటుంబాలను సహాయ శిబిరాలకు తరలించాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు జలాశయాలు, చెరువులు, కుంటల్లో నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ కలెక్టర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం..

తుఫాన్ ప్రభావంతో వర్షపునీరు నిల్వ ఉండి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పురపాలక, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశు సంపద కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. కాగా, రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్, యాదాద్రి భువనగిరి, మెదక్, మేడ్చల్, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో బుధవారం విపత్తుల నిర్వహణ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 13 వేల దొంగ ఓట్లు నమోదు చేయించింది

గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ఈ నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన 'మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం'లో కేటీఆర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను అంగట్లో సరుకులా కొని ఉప ఎన్నికలో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆయన గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఓటర్లు ఆలోచించాలని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రూ.వెయ్యి కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క పని చేయలేదన్నారు. అభివృద్ధి నిధుల కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

ఒక్కరూ సంతోషంగా లేరు

'కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించడంతో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదు. ఇందిరమ్మ రాజ్యం అంటూ.. పేదల కోసం ఒక్క ఇల్లు కట్టకున్నా హైడ్రా పేరిట బుల్డోజర్లతో పేదల ఇళ్లు కూల్చారు. యూసుఫ్‌గూడలో సన్మానం పేరిట ముఖ్యమంత్రే వెళ్లి సినీ కార్మికులతో శాలువాలు కప్పించుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట మోసగించారు. బడ్జెట్‌లో ఏటా బీసీలకు రూ.20 వేల కోట్లు పెడతామని, ఆ దిశగా రేవంత్ ప్రయత్నం చేయలేదు'అని కేటీఆర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెల్వకపోతే మళ్లీ మూడేళ్ల వరకు ప్రజలు వేచి చూడాల్సిన అవసరం రాకపోవచ్చని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే రాష్ట్రంలో ఏమైనా జరగొచ్చని, ఎటువంటి మార్పులైనా సంభవిస్తాయన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మున్నూరుకాపు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెసుకు బుద్ధి చెప్పాలని, భవిష్యత్తులో కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. 4కోట్లమంది రాష్ట్ర ప్రజలు 4లక్షలమంది ఓటర్ల వైపు చూస్తున్నారని, జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎసకు ఓట్లేస్తే కాంగ్రెసకు బుద్ధి వస్తుందన్నారు. కాంగ్రెసకు ఓటేయాలనే ఉత్సాహం ఎవ్వరిలోనూ కనిపించడం లేదని, అందుకే కాంగ్రెస్ కొత్తవేషాలు వేస్తోందని, మంత్రులు గల్లీ లీడర్లలాగా తిరుగుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దొంగఓట్లతో అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ 12 నుంచి 13వేల దొంగఓట్లు సృష్టించిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి రెండేళ్ల కిందట ప్రజలు మోసపోయారని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ డబ్బులిస్తే తీసుకోవాలని, ఓటుమాత్రం బీఆర్ఎస్ అభ్యర్థికే వేయాలని ఆయన ఓటర్లకు సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క ఇల్లు కూడా కట్టకపోగా, వేలాది ఇళ్లను నేలమట్టం చేశారని, పెద్దల ఇండ్లజోలికి వెళ్లని హైడ్రా పేదల ఇళ్లు కనిపిస్తే కూల్చివేస్తోందన్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ బీసీలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తేనే ఇది జరుగుతుందని తాము ముందే చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని కేటీఆర్ చెప్పారు.

# ఓట్లు వేస్తామంటే మోదీ డ్యాన్స్ కూడా చేస్తారు

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రచార వేగాన్ని పెంచారు. బుధవారం నాడు ముజఫర్‌పూర్‌లోని సక్రా నియోజకవర్గంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి ప్రజల బాధల కన్నా ఓట్లే ముఖ్యమని ఆయన ఆరోపించారు. వర్షంలోనూ ప్రసంగాన్ని కొనసాగించిన రాహుల్ గాంధీ, "నరేంద్ర మోదీకి ఓట్లు తప్ప మరేదీ పట్టదు. మీరు ఓటు వేస్తామని చెప్పండి, ఆయన వేదికపై డ్యాన్స్ చేయమన్నా చేస్తారు. ఓట్లు పొందడానికి ఆయన ఏదైనా చేయగలరు" అని ఎద్దేవా చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రధాని మోదీ మతపరమైన మనోభావాలను వాడుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. "ఛఠ్ పూజ సమయంలో ప్రజలు యమునా నదిలో స్నానాలు చేస్తూ పూజలు చేస్తుంటే, మోదీ మాత్రం తన కోసం ప్రత్యేకంగా నిర్మించుకున్న స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశారు. దీన్నిబట్టి బీహార్ ప్రజల విశ్వాసాలతో ఆయనకు సంబంధం లేదని, కేవలం మీ ఓట్లు మాత్రమే కావాలని స్పష్టమవుతోంది" అని విమర్శించారు. ప్రధాని మోదీ పేదల కోసం కాకుండా పారిశ్రామికవేత్తల కోసమే పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎన్నికల తర్వాత నరేంద్ర మోదీ రైతులు లేదా పేదలతో కనిపించరు. ఆయన చిన్న పరిశ్రమలను నాశనం చేసి, కేవలం పారిశ్రామికవేత్తలకే లబ్ధి చేకూరుస్తున్నారు. మా కల 'మేడ్ ఇన్ చైనా' కాదు, 'మేడ్ ఇన్ బీహార్' వస్తువులను చూడటం" అని అన్నారు. ఈ సభలో రాహుల్ గాంధీతో పాటు మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్, వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధినేత ముఖేశ్ సహానీ కూడా పాల్గొన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాలను మోసం చేసిన ఎన్డీయే 'డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని' కూకటివేళ్లతో పెకలించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బీహార్‌లో విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని రాహుల్ అన్నారు. "బీహార్‌లో విద్యకు అర్థం లేకుండా పోయింది. పేపర్ లీక్‌లు కష్టపడి చదివిన యువత భవిష్యత్తును నాశనం చేశాయి. బీహారీలు అప్పులు చేసి విద్య, ఉద్యోగాల కోసం వలస వెళ్లాల్సి వస్తోంది. ఢిల్లీలోని ఎయిమ్స్ ఫ్లైఓవర్ కింద వారు బతుకు పోరాటం చేయడం మనం చూడవచ్చు," అని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. "మేం కులగణన డిమాండ్ చేశాం, కానీ మోదీ, బీజేపీ మౌనంగా ఉన్నాయి. వారు సామాజిక న్యాయానికి వ్యతిరేకం. నితీశ్ కుమార్ పూర్తిగా బీజేపీ నియంత్రణలో ఉన్నారు. ఈ ప్రభుత్వాన్ని మార్చాల్సిన సమయం వచ్చింది. మేం ప్రతి కులానికి, ఐదేళ్లలో బిహార్‌లో దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# నన్ను విమర్శించడం వారి జన్మహక్కుగా భావిస్తున్నారు.

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అగ్రనేతల పర్యటనలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలలో రెండు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా ఎన్డీఏ కూటమి ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ బీహార్‌లో బీజేపీ-ఎన్డీఏ కూటమి సంపూర్ణ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "బీహార్‌లోని నా కుటుంబ సభ్యులే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం కోసం స్వయంగా బరిలోకి దిగారు. ఈ ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ ఉదయం 11 గంటలకు ముజఫర్‌పూర్‌లో, మధ్యాహ్నం 12:45 గంటలకు ఛప్రాలో ప్రజలతో సంభాషించే భాగ్యం నాకు కలుగుతుంది. రాష్ట్రంలోని నా సోదర సోదరీమణులు మరోసారి విజయ శంఖాన్ని పూరిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ముజఫర్‌పూర్‌లో జరిగిన మహాఘట్‌బంధన్ ఉమ్మడి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "ఆయనకు (మోదీకి) కేవలం మీ ఓటు మాత్రమే కావాలి. ఓట్ల కోసం డ్రామా చేయమంటే చేస్తారు. మీరేమైనా చేయించగలరు. నరేంద్ర మోదీని డ్యాన్స్ చేయమన్నా చేస్తారు" అంటూ రాహుల్ విమర్శించారు. "వారు మీ ఓట్లను దొంగిలించే పనిలో ఉన్నారు. మహారాష్ట్ర, హర్యానాలలో ఎన్నికలను దొంగిలించారు. ఇప్పుడు బీహార్‌లోనూ అదే ప్రయత్నం చేస్తారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదిలా ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా బుధవారం బేగుసరాయ్, సమస్తిపూర్, దర్భంగాలలో ఎన్డీఏ తరఫున ప్రచార ర్యాలీలు నిర్వహించారు. 2025 బీహార్ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటముల మధ్య నెలకొంది. ఎన్డీఏలో బీజేపీ, జేడీ(యూ), ఎల్‌జేపీ (రామ్ విలాస్) వంటి పార్టీలు ఉండగా, మహాఘట్‌బంధన్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు ఉన్నాయి. వీటికి తోడు ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ కూడా రాష్ట్రంలోని 243 స్థానాల్లో పోటీ చేస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. తనను విమర్శించడం తమ జన్మహక్కుగా భావిస్తున్నారని రాహుల్ గాంధీ, తేజస్వీయాదవ్ పై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఈ ఇద్దరు యువరాజుల కుటుంబాలు అత్యంత అవినీతిమయమైన కుటుంబాలు అని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ, తేజస్వీయాదవ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ కోట్ల రూపాయల స్కామ్?లలో బెయిల్ పై బయట ఉన్న ఈ ఇద్దరు నామ్‌దార్ లు ప్రజల కోసం పని చేస్తున్న కామ్‌దార్ ను దూషిస్తున్నారని మండ్డారు. ఒక చాయ్ వాలా ఇంతటి స్థాయికి రావడాన్ని వారు భరించలేక నన్ను తిడుతున్నారన్నారు.

# గోదావరి జలాల ఎత్తిపోతలపై మౌనమెందుకు

వృథాగా పోతున్న వరద జలాలను మిడ్ మానేరు , లోయర్ మానేరు గేట్లు ఎత్తి వేల టీఎంసీల నీటిని నదిలోకి నీరు వదులుతున్నారని ఆరోపించారు. తక్కువ ఖర్చుతో మల్లన్న సాగర్‌ను నింపుకునే అవకాశం ఉన్నా సర్కార్ ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు. మిడ్ మానేరు నుంచి అనంతగిరి, రంగనాయక సాగర్ మీదుగా ఎత్తిపోతలపై మౌనముద్రలో రేవంత్‌రెడ్డి ఉన్నారని సెటైర్లు వేశారు. భారీ వర్షాల నేపథ్యంలో తక్కువ ఖర్చుతో మల్లన్న సాగర్‌కు నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఇప్పుడు తప్పితే తర్వాత రోజుల్లో ఎక్కువ ఖర్చుతో ఎల్లంపల్లి నుంచి నీటిని మిడ్ మానేరుకు, అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు ఎత్తిపోయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా నడుచుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. అసంబద్ధ నిర్ణయాలతో ప్రజలపై పెనుభారం పడుతోందని కవిత ఆక్షేపించారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు వయోభారంతో మంగళవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పలువురు ప్రముఖులు, పార్టీల ముఖ్య నేతలు, అభిమానులు హరీశ్‌రావు ఇంటికి వెళ్లి పరామర్శిస్తున్నారు. ఆయన తండ్రి మరణం పట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ పర్యటనలో జాగృతి జనం బాట కార్యక్రమంలో ఉన్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత కోకాపేట్ లోని హరీశ్‌రావు నివాసానికి భర్త అనిల్‌తో కలిసి వెళ్లారు. ముందుగా సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరీశ్‌రావుతో మాట్లాడి, ఆయన కుటుంబ సభ్యులు, మేనత్త లక్ష్మిని ఓదార్చారు. ఇక ఆమె నేరుగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయానికి వెళ్లిపోయారు. కాగా, ఇటీవలే కల్వకుంట్ల కవిత మాజీ మంత్రి హరీశ్‌రావుపై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం అవినీతిలో తన తండ్రి కేసీఆర్ పాత్ర లేదని అంతా హరీశ్‌రావే ముందుడి నడిపించాడంటూ ఫైర్ అయ్యారు. కోవర్టుల కారణంగా బీఆర్ఎస్ పార్టీ నాశనమైందని ఆయనను ఉద్దేశించి సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ హరీశ్‌రావు, సంతోష్‌రావులేనని మీడియా ఎదుట స్టేట్‌మెంట్ ఇవ్వడం అప్పట్లో తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, తాజాగా హరీశ్ తండ్రి కన్నుమూసిన నేపథ్యంలో కవిత నేరుగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించడం ఆసక్తికరంగా మారింది. నిన్న, మొన్నటి వరకు అసలు ఇద్దరి మధ్య ఇక మాటలుండవని అనుకున్న రాజకీయ విశ్లేషకులు తాజా పరిణామంతో పాలిటిక్స్‌లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరనే మరోసారి రుజువైందని చెవులు కొరుక్కుంటున్నారు. ఇద్దరి మధ్య పంచాయితీ సమసినట్లేనా అని చర్చించుకుంటున్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎంఐఎం నాయకులు

**- రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31**
ప్రతి పలువురు ఎంఐఎం నేతలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ.. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఫైరయ్యారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. అయితే.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయాలని అన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు కేటీఆర్. పేదల ఇండ్లు



కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఇక.. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ఆయన ధైర్యం చెప్పారు. ప్రజలకు తాము ఎప్పటికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా పనిచేయాలని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు.

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

**- సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ.**
**- ఈ కార్యక్రమం లో విద్యార్థులు, యువత, ప్రజలు,క్రీడాకారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు**



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 వేములవాడ**
సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూరి భా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో భాగంగా 2%ఎ% రన్ నిర్వహించడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్ధార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా ప్రజల కు పటేల్ చేసిన సేవలు తెలియజేయాలి అని, దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం,రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాజశేఖర్, సతీష్, రమేష్,ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, యువత, క్రీడాకారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం విజయవంతం.

**- సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహణ.**
**- రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం.**
**- రన్ ఫర్ యూనిటీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు,యువత,క్రీడాకారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది.**
**- సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 సిరిసిల్ల ప్రతిది**
కార్యక్రమంలో విద్యార్థులు,యువత పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్.,గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ుదేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని ఎస్పీ గారు పేర్కొన్నారు. యావత్ భారతావనిలోని



ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,బెటాలియన్ కమాండెంట్ సురేష్,సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,అసిస్టెంట్ కమాండెంట్ లు రాందాస్ , ఎస్. సురేష్ ఇన్స్పెక్టర్ లు కృష్ణ, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్.ఐ లు,కిరణ్ కుమార్, శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, సాయి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది, విద్యార్థులు, యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ మరో కీలక నిర్ణయం.. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలకి కార్పొరేషన్ల పదవులు

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 ప్రతినిధి**
తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు లైన్ క్లియర్ అయింది. మంత్రి పదవి కోసం ఎదురుచూసిన సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావులకు కార్పొరేషన్ ఛైర్మన్ల పదవులు కేటాయించింది రేవంత్‌రెడ్డి సర్కార్. నవంబర్‌లో పూర్తి స్థాయి మంత్రివర్గ విస్తరణ చేయనున్నట్లు సమాచారం. అయితే కేబినెట్ విస్తరణలో భాగంగా కొంతమందిని పక్కన పెట్టి కొత్తవారికి మంత్రి పదవులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. సామాజిక




వర్గాలు, ఉమ్మడి జిల్లాల ప్రాధాన్యత ఆధారంగా కేబినెట్ కూర్పు చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని నియమించింది. కేబినెట్ హోదాతో తెలంగాణ ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. 6 గ్యారెంటీల అమలు బాధ్యతని సుదర్శన్‌రెడ్డికి అప్పగించింది కాంగ్రెస్ సర్కార్. అయితే, మంత్రి పదవిని సుదర్శన్‌రెడ్డి ఆశించారు. సివిల్ సప్లాయీస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుని నియమించింది. కేబినెట్ హోదాతో కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు కొనసాగనున్నారు.

# మెదక్ ట్రాన్స్కో డిఇ కార్యాలయంలో ఏసీపీ దాడులు

**- అనిషా కు చిక్కిన ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ షేక్ చాంద్ షరీఫ్ పాషా**
**- 21 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ డివిజనల్ ఇంజనీర్**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 మెదక్**
ఓ రైతు దగ్గర నుండి 30 వేలు డిమాండ్ చేసిన ట్రాన్స్కో డి ఈ 9 వేలు ప్రవేట్ వ్యక్తి ద్వారా ఫోన్ పే చేయించుకున్న డీ ఈ 21 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అనిషా అధికారులు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న తనిఖీలు



# పదవి విరమణ సన్మాన కార్యక్రమం



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 దుబ్బాక**
దుబ్బాక లో బస్సు డిపోలో మోహినికుంట వాస్తవ్యులు మెరుగు నాంపల్లి గౌడ్ పదవి విరమణ కార్యక్రమనికి హాజరై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు, మోహినికుంట గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పరిధిపేట వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మోహినికుంట గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మోతె శ్రీనివాస్, హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- అర్పించిన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి**



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 హైదరాబాద్**
ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ నందన్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించి ఘన నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు నందన్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 ప్రతినిధి**
భూసంస్కరణలు, రాజభరణాల రద్దు ,బ్యాంకుల జాతీయం ,హరిత విప్లవం లాంటి ఎన్నో విప్లమాత్మక నిర్ణయాలు ఇందిరా యే ఇండియాగా పరిపాలన చేసి ప్రజల మన్ననలు పొంది ,అంతర్జాతీయ స్థాయిలో అంతరిక్షంలో భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో నిలబెట్టిన అత్యున్నత స్థానంలో నిలబెట్టిన ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా జలగం ప్రవీణ్ (టోనీ) అధ్వర్యంలో ఎర్రగడ్డ లోని 71 వ బూత్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ %ంష% సెల్ విభాగం అధ్యక్షుడు అకునూరి బాలరాజు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి గడ్డం మధుకర్ (చోటు), ఏఎంసి డైరెక్టర్లు అరపెల్లి బాలు, పొన్నాల పర్శరాములు, నర్సయ్య, అసరీ బాలరాజు, గుగ్గిళ్ళ భరత్, ఎడ్ల తిరుపతి, బాలసాని శ్రీనివాస్, గదరీ కిషన్, మీరలా శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి వేడుకలు



**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 సిరిసిల్ల ప్రతినిధి**
సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన అనంతరం ప్రతిజ్ఞ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,గారు,పోలీస్ అధికారులు, సిబ్బంది. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు,ఆర్.ఐ లు రమేష్, మధుకర్ , యాదగిరి,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాకు ఏ శాఖ ఇవ్వాలనేది సీఎం రేవంత్ నిర్ణయిస్తారు: అజహరుద్దీన్



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 హైదరాబాద్
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు, నా మంత్రి పదవికి సంబంధం లేదు ఏ శాఖ అప్పగించినా నిబద్ధతతో పని చేస్తా నన్ను కేబినెట్‌లోకి తీసుకోవడం హైకమాండ్, సీఎం నిర్ణయం నాపై ఎప్పటినుంచో ఆరోపణలు చేస్తున్నారు నేనెంటో దేశ ప్రజలకు తెలుసు - మంత్రి అజహరుద్దీన్

# ప్రచారంలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కేకే మహేందర్ రెడ్డి



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 ప్రతినిధి
ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్ర గడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కొరకు హస్తం గుర్తుకే ఓటు వేయాలని డివిజన్ ప్రజలను కోరుతూ గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి

# రాజ్ భవన్ నందు జరిగిన మొహమ్మద్ అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మదన్ మోహన్

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 హైదరాబాద్
హైదరాబాద్: ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర కొత్త మంత్రివర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీ మొహమ్మద్ అజహరుద్దీన్ గారిని కలసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ "అజహరుద్దీన్ గారు కాంగ్రెస్ పార్టీకి విశేషమైన సేవలు అందించారు. క్రీడలలోనే కాదు, ప్రజాసేవలోనూ ఆయనకు విశేషమైన అనుభవం ఉంది. ఆయన మంత్రిగా నియమించబడడం రాష్ట్రానికి మేలుచేసే నిర్ణయం. పార్టీ బలోపేతానికి, యువతకు స్ఫూర్తిగా నిలుస్తారు" అని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎల్లారెడ్డి నియోజకవర్గం



# రాజన్న ఆలయ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నిజాయితీ

**- మహిళకు హ్యాండ్ బ్యాగ్ అప్పగించిన ఏరెడ్డి బాల్ రెడ్డి**



మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 వేములవాడ
వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ కౌంటర్ కేంద్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి నిజాయితీ చాటుకున్నాడు. వివరాల్లోకెళితే కంది కట్కూర్ కు చెందిన భక్తురాలు రాజన్న ఆలయంలో శుక్రవారం దర్శనార్థం వచ్చింది. దర్శనం అనంతరం లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసిన అనంతరం హ్యాండ్ బ్యాగ్ అక్కడే మరిచిపోయింది. గమనించిన కాంట్రాక్టు ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి హ్యాండ్ బ్యాగ్ ను భక్తురాలికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. దీంతో హ్యాండ్ బ్యాగ్ అప్పగించిన ఉద్యోగికి భక్తురాలు ధన్యవాదాలు తెలిపింది.

# జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు

**- పార్టీ గుర్తుతో ఓటర్ స్లిప్పులు పంచుతున్నారని ఆరోపణ**
**- రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి**
**- ఆర్వో ఆదేశాలతో కేసు నమోదు చేసిన బోరబండ పోలీసులు**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 హైదరాబాద్
హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై కేసు నమోదైంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై బోరబండ పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. పార్టీ గుర్తుతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుతో ఉన్న ఓటర్ స్లిప్పులను ప్రజలకు పంచుతున్నారని కాంగ్రెస్ మీడియా, కమ్యూనికేషన్ ఛైర్మన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఇది ఎన్నికల నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నేరుగా రిటర్నింగ్ అధికారికి (ఆర్వో) లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత మోహన్ రెడ్డి చేసిన ఫిర్యాదును స్వీకరించిన రిటర్నింగ్ అధికారి, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఆర్వో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన బోరబండ పోలీసులు, మాగంటి సునీతపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.



# సీఎం రేవంత్ రెడ్డితో బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ భేటీ

మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 ప్రతినిధి
బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. గురువారం సాయంత్రం ముంబైలో వీరి భేటీ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తానని సల్మాన్ ఖాన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో వీరిద్దరి మధ్య జరిగిన చర్చల పూర్తి వివరాలు బయటకు రానప్పటికీ, తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో ఇనుమడింపజేసే అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. (తెలంగాణ రైజింగ్) అనే సందేశాన్ని ప్రపంచ నలుమూలలకూ తీసుకెళ్తానని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కావడం ఇది రెండోసారి. గత జులై నెలలో ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ముఖ్యమంత్రిని కలిసి, రాష్ట్ర ప్రభుత్వ జ్యూరీ అవార్డు ప్రకటించినందుకు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖుల ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, రాష్ట్ర ప్రతిష్ఠను పెంచడంలో భాగంగానే ఈ సమావేశాలు జరుగుతున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



# కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని

**- జిల్లా అధ్యక్షుడు రొడ్డబోయిన గోపి డిమాండ్**
**- నిన్నటి రోజున అకాల వర్షంతో ధాన్యం తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు**

మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల మరియు గంభీరావుపేట్ మండలంలోని ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రంను సందర్శించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి మరియు వివిధ మండలాల అధ్యక్షులు రేపాక రామచంద్రం రెడ్డి మరియు కోడె రమేష్ తో కలిసి పరిశీలించారు బాధిత రైతులను కలిసి వారితో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల క్రితం వడ్లు కొనుగోలు కేంద్రాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు నిన్నటి రోజున కురిసిన అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూడాలని అదేవిధంగా గౌరవ కలెక్టర్ గారు బాధ్యత తీసుకోవాలి రైస్ మిల్లర్లతోటి మాట్లాడాలి మాచర్ను పట్టించుకోకుండా రైతులందరికీ న్యాయం చేసే విధంగా తొందరగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి ఇక్కడ పారాబైల్డ్ రైస్ కనుక తప్పకుండా రైతులందరికీ న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తాను ఇవ్వలేదు మరియు రైతులకు పాలిథిన్ కవర్లు అందించాలని రైతులను విస్మరించకూడదని రైతుల పక్షాన ఈ కోరిక కోరుతున్నాం అదేవిధంగా ఈ లారీల సమస్యను కూడా ఎవరైతే టెండర్ చేశారో వాళ్లు పంపితే గాని లారీలు వచ్చే పరిస్థితి లేదు దానివల్ల కూడా రైతులకు ఆలస్యం అవుతుంది కనుక రైతులందరికీ న్యాయం చేసే విధంగా ఈ మాచర్ను ఒకటి రైస్ మిల్లర్ల మీద ఒత్తిడి చేసి తొందరగా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు గంట అశోక్ నాగరాజు గౌడ్ మహేష్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ రవీందర్ సత్యనారాయణ సర్వోత్తమ్ శ్రీశైలం వాజిద్ హుస్సేన్ దేవేందర్ యాదవ్ నర్సింలు దేవరాజు శ్రీకాంత్ ప్రశాంత్ రాకేష్ సాయి కిరణ్ నర్మల సాయి దేవేందర్ నాయక్ రవీందర్ నాయక్ నరేష్ రాజేష్ నరేష్ నవీన్ సంతోష్ చారి శేఖర్ వెంకటేష్ రెడ్డి గురుక మోహన్ శ్రీశైలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# చేర్యాలలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్
కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న గొప్ప కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర నాయకులు అందె అశోక్ అన్నారు. శుక్రవారం కార్మిక సంఘం 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గాంధీ సెంటర్ వద్ద కార్మిక సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబాయి నగరంలో పురుడు పోసుకున్నదన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులలో కార్మిక గర్జవల నుండి ఏఐటీయూసీ ఆవిర్భవించిందని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం అందరికన్నా ముందే నినదించిన ఏకైక సంఘం ఏఐటీయూసీ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరు కలిపిన మొనగాడి సంఘం కార్మిక హక్కుల కొరకు జీవన ప్రమాణాలు మెరుగుదల కోసం అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న సౌకర్యాలను సాధించిందన్నారు. నేడు భారతదేశంలో కార్మిక వర్గం నెత్తురు చిందించి ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతుందన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను అమల్లో ఉన్న చట్టాలను అన్నిటినీ నాలుగు కోడులుగా విభజించి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ రంగాలను పరిరక్షించేందుకు కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, చింతల నరేష్, నంగి సత్తయ్య, మల్లిగారి నరసింహులు, సకినాల సాయినాథ్, ఎండి.గోరెమియా, కార్మికుల పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె ప్రారంభం

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్.**

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వేతనాలను వచ్చే వరకు మధ్యాహ్న భోజనాన్ని బందు పెడుతున్నామని రేపటి నుండే సమ్మెను ప్రారంభిస్తున్నామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ తెలిపారు. శుక్రవారం రోజున చేర్యాల మండలంలోని ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సిబ్బందికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ 9 నెలల కాలం నుండి ఎగ్గు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఐదు నెలల నుండి ఐదు నెలల నుండి కూరగాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అలాగే తొమ్మిది నెలల నుండి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 1000 ఐదు నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 2000 వేతనం పెండింగ్ లో ఉన్నాయని ఒకవైపు పెట్టినటువంటి పెట్టుబడి రాక మరోవైపు వేతనాలు రాక మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అప్పులు చేసి మరి వంటలు వండుతున్న సరైన వంటలు చేయట్లేదు అంటూ ఒకవైపు అధికారులు వేధిస్తున్నారని మరోవైపు తెచ్చిన అప్పులకి మిత్తులు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి తరుణంలో పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు వచ్చేంతవరకు మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు చేయబోరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పెండింగ్



బిల్లులు పెండింగ్ వేతనాలు వచ్చే విధంగా చూడాలని కోరారు. లేని పక్షంలో ఈ సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు .ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండకింది అరుణ్, దండేబోయిన భాస్కర్, తుప్పతి రాజు, మధ్యాహ్న భోజన కార్మికులు ఓరుగలు వేంకటవ్వ, తాడురి సౌభాగ్యలక్ష్మీ, చిర్ల రజిత, ముచ్చెల్లి కృష్ణవేణి, పోలోజు పద్మ, గుడ్ల పద్మ, తరిగొప్పుల స్వప్న,చింతకింది కనకవ్వ, మంజ నర్సమ్మ, ఉత్కం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# వధువు శృతికి పుస్తె మట్టెలు వితరణ.

**మేకర్తి దినపత్రిక అక్టోబర్ 31 ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు మండలం లోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మల్లవ్వ దేవయ్య పెద్ద కూతురు శృతి వివాహనికి పుస్తె మట్టెలు అందించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పోతుగల్ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు శృతి కుటుంబ పరిస్థితిని విద్యాసాగర్ రావు ద్వారా తెలపడంతో వెంటనే స్పందించిన మాధవి వెంకటేశ్వర్ రావు పెళ్లి కూతురుకు పుస్తె మట్టెలు అందించడం జరిగిందని రాజమల్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ దేవరాజు పోసుగొండ నరసింహులు మేకల ఎల్లయ్య పోడేండ్ల బాల కొమురయ్య పోసుగొండ మల్లేశం దేవయ్య బొమ్మ నాగరాజు మేకల బుచ్చయ్య చీరాల బిక్షపతి బొమ్మ అకుష్ బొమ్మ సతీష్ తదితరులు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫ్యూచర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**- జాతీయ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండు వినోద్ (వినోద్ ఫౌండేషన్)ఆధ్వర్యంలో**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 గంభీరావుపేట మండల రిపోర్టర్ బోయ లక్ష్మణ్**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలంలో వినోద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫ్యూచర్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తో పాటు అన్ని పాఠశాలలో వినోద్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు 300 ఫ్యూచర్ క్యాలెండర్ అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఫ్యూచర్ క్యాలెండర్లో విద్యార్థులు మంచి చదువును ఒక కెరియర్ క్యాలెండర్ రూపంలో మలుచుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి మండల అధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్ ఉపాధ్యక్షులు ఎక్కాల దేవి చంద్రం బీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ అభినందన సభ

**మేకార్తీదినపత్రిక అక్టోబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



సిద్దిపేట జిల్లాసివిల్ సప్లై జిల్లా అసిస్టెంట్ మేనేజర్ కొండ చంద్రయ్య ఉద్యోగ విరమణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా రేషన్ డీలర్ల కలసి పూలమాలవేసి శాలువాతో సన్మానించడం జరిగినది. డీలర్లు మాట్లాడుతూ చంద్రయ్య సిద్దిపేట రేషన్ డీలర్లకు వృత్తిరీత్యా సహాయము చేసేవాడు. తన వంతు సహాయము చేసిన కొండ చంద్రయ్యను డీలర్లు ఎప్పుడు మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద లక్ష్మారెడ్డి, కూర ప్రకాష్ ,పోగుల వీరేశం, బొజ్జ నరేందర్, బెజ్జంకి వెంకటేశం, అజీజ్ , సిద్దిపేట జిల్లారేషన్ డీలర్లు, పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత టీకాలు

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 31 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**



జనగామ జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో షామీర్పేట గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బనుక శివరాజ్ యాదవ్ జనగాం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రారంభించడం జరిగినది. గ్రామంలో ఉన్న రైతు సోదరులందరూ ఈ ఉచిత టీకాలను అన్ని పశువులకు వేయించుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్ మరియు వి ఎల్ వో ఆఫీస్ గోపాలమిత్ర హరి విజయ డైరీ చైర్మన్ చాపల నరసింహులు కంసాని భాస్కర్ రెడ్డి పత్తి నరేందర్ ప్రవీణ్ పత్తి ప్రకాష్ అల్లం నరేందర్ ఆవుల మహేష్ శశి కుమార్ బనక బిక్షపతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలోఇందిరాగాంధీ వర్ధంతి

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**



ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చేర్యాల పట్టణంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డిక్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం ఆత్మ కమిటీ చైర్మెన్ జక్కుల తిరుపతి యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆడేపు చెంద్రయ్య ఏఎంసి డైరెక్టర్లు పాల లక్ష్మీ నారాయణ తడక లింగం అల్లం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్ పచ్చిమడ్ల సతీష్ రాగుల శ్రీనివాస్ రెడ్డి రంగు శంకర్ బందిగ రాకేష్ క్రిష్ణ గూడ రాజిరెడ్డి పోతుగంటి ప్రసాద్ నీలం సన్నీ తాటికొండ సదానందం చింతల మల్లేశం పచ్చిమడ్ల వెంకటయ్య రఘువీర్, గదరాజు సురేందర్ శేవెల్ల రాజయ్య మల్లిగారి నర్సింలు ఇప్పకాయల రామచంద్రం ఎండీ నాజర్ సొంటే విక్రమ్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఉక్కు మనిషి స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీ ను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్ నుండి పాత బస్టాండ్ సర్ధార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడారు.




దేశ సమగ్రత, ఐక్యత విలువలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సర్ధార్ పటేల్ కృషి మరువలేనిదని గోపి అన్నారు. భారత దేశాన్ని ఏకీకృతం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని, దేశ నిర్మాణంలో పటేల్ పాత్రను ముఖ్యంగా 500కు పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన అద్భుతమైన చాకచక్యాన్ని గుర్తు చేసుకోవడం గర్వకారణంమన్నారు. అప్పటి నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో అంతర్భాగం చేయడానికి ఆయన చేపట్టిన చారిత్రక చర్య ఆపరేషన్ పోలో నేటి తరాలు తెలుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యత ర్యాలీ ద్వారా పటేల్ సేవలకు నివాళులర్పించిన ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఐరన్ మ్యాన్ గా పటేల్ తీసుకున్న చొరవ నేటి భారతదేశానికి ప్రతిరూపమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు వివిధ మోర్చల నాయకులు మరియు వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి 1,73,000/- రూపాయల జరిమానా, మరియు ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష

**- మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి 10వేల రూపాయల జరిమానా అమల్లోకి రావడం జరిగింది**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 సిద్దిపేట్ టౌన్ రిపోర్టర్ రంజిత్ కుమార్**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 17 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు సిద్దిపేట 1%ర్% అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి, ముందు హాజరుపరచగా విచారణ చేసి 17 మందికి ? 1,73,000/- రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధించారు జైలు శిక్ష పడిన అతని వివరాలు బండారి బుచ్చయ్య తండ్రి రాజయ్య, నారాయణరావుపేట గ్రామము మండలం. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు




తస్మాత్ జాగ్రత్త కె. ప్రవీణ్ కుమార్ సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

# ముస్తాబాద్ లో 2కే రన్ విజయవంతం :ఎస్ఐ గణేష్,

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలో శుక్రవారం రోజున ఉదయం సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఎస్ఐ జండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఏఎమ్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన 2కే రన్ కార్యక్రమంలో విద్యార్థులు,యువకులు,యువ నాయకులు,పోలీస్ అధికారులు,సిబ్బందితో కలసి ఎస్ఐ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా




ఎస్ఐ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని,ఆయన ఆలోచనలు,స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యంపెంపొందుతుందని పేర్కొన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు. దాదాపు 2 వందల మంది యువకులు ఈ 2 కే రన్ లో పాల్గొన్నారని తెలిపారు. గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు,సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ 31 ప్రతినిధి**

వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ పరిశీలన అనంతరం, హనుమకొండ చేరుకున్న ముఖ్యమంత్రి పట్టణంలోని సమ్మయ్య నగర్, కాపువాడ, పోతననగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్న ఆ ప్రాంతాలను పరిశీలిస్తూ బాధితులతో మాట్లాడారు. అవసరమైన సహాయక చర్యలు తీసుకుని, అన్ని రకాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, నాలాలను పరిశీలించి, మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. తక్షణం పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనులు, తక్షణం తీసుకోవలసిన చర్యలపై ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

